16-04-16 ఓం శాంతి మధువనం

నిమిత్త టీచర్లు మరియు సర్వ బ్రాహ్మణ కుల భూషణ సోదరీ సోదరులకు మధుర స్మృతిపత్రము

ప్రాణప్రియులైన అవ్యక్త బాప్‌దాదాకు అతి స్నేహీలు, సర్వుల శుభచింతకులు, సదా బాబా గుణాలు మరియు కర్తవ్యములో సమానత ద్వారా సంగమయుగ ప్రాలబ్ధపు అనుభవమును చేసేవారు, సర్వ ప్రాప్తి స్వరూప, దేశ విదేశములలో విశ్వ కళ్యాణ సేవకు నిమిత్తులైన టీచరు అక్కయ్యలు మరియు సర్వ బ్రాహ్మణ కుల భూషణ సోదరీ సోదరులారా, ఈశ్వరీయ స్నేహ సంపన్న మధుర స్మృతిని స్వీకరించండి.

తర్వాత సమాచారమేమనగా – మధువన అనంతమైన ఇంటిలో బాప్‌దాదా యొక్క ఈ సీజన్ చాలా–చాలా నిర్విఘ్నంగా, అందరినీ అవ్యక్త పాలన ద్వారా నిండుగా చేసేదిగా ఉంది. ఇప్పుడు చివరిలో మళ్ళీ భారతదేశములోని ముఖ్య సోదర సోదరీలందరూ 2016–2017 కొరకు స్వ–ఉన్నతి మరియు సేవల కొరకు చాలా మంచి మంచి ప్లాన్లను తయారుచేసారు. పరమాత్మ బాబా యొక్క దివ్య కర్తవ్యములో ఇప్పుడు 80 సంవత్సరములు పూర్తవుతున్నాయి, ఇప్పుడైతే దీనిని ప్రపంచము ముందు ప్రత్యక్షము చెయ్యవలసిందే అని అందరిలో ఈ ఉల్లాస–ఉత్సాహాలే కనిపించాయి. అందరూ బ్రహ్మాకుమారీలనైతే తెలుసుకున్నారు కానీ స్వయం ముక్తి–జీవన్ముక్తి దాత బాబా వచ్చి ఉన్నారు, వారి నుండి మా జన్మ సిద్ధ అధికారమును తీసుకోవాలి, అన్న ఈ అనుభూతి యొక్క తరంగాన్ని ఇప్పుడు వ్యాపింపజేయాలి. మీటింగ్ యొక్క పూర్తి బులెటిన్ మీ అందరి వద్దకు రానేవస్తుంది.

ఇప్పుడు నేను డోంట్ థింక్ (ఆలోచించవద్దు) అని కూడా చెప్పను ఎందుకంటే మన ఒక్కొక్క ఆలోచనలో అనేక సేవలు నిండి ఉన్నాయి. మధురమైన బాబా ఈ శరీరములో కూర్చోబెట్టారు, కానీ ఏ ఆత్మతోనైనా ఏ విధమైన ఇచ్చిపుచ్చుకోవటాలు లేవు. బాబా వీటి నుండి ఫ్రీ చేసేసారు. మనసు శాంతిగా, బుద్ధి స్థిరముగా, దృఢముగా, అచలముగా ఉంటుంది, ఎప్పుడూ డోలాయమానముగా, చలించే విధముగా ఉండవు. మనసు చాలా సత్యమైనది, స్వచ్ఛమైనది. సత్యమైన మనసు ఉంటే బాబా సంతోషిస్తారు. ధైర్యము పిల్లలది – సహాయము బాబాది. ఎంత తేలికగా ఉంటారో అంతగా శక్తి పనిచేస్తుంది. మాట్లాడటానికి నాకైతే ఏ మిత్రులూ లేరు, ఏ సంబంధీకులూ లేరు, కనుక మౌనంగా ఉండటము మరియు బాబాతో మధురాతి మధురమైన విషయాలను మాట్లాడటము అనేది నా కొరకు చాలా ఈజీ (సులభము). ఒకటే బలము–ఒకటే విశ్వాసముపై నడవాలి.

ఇప్పుడు మీ అందరికీ నాదొక ప్రశ్న – మీరు ముక్తిధామములో ఉంటారా లేక ముక్తిధామానికి వెళ్ళాలా? చెప్పండి, ఏం చెయ్యాలి? నేను ఏమని అనుభూతి చేస్తానంటే, ఎప్పటినుండైతే బాబాకు చెందినట్లుగా అయ్యానో, వారసత్వముగా బాబా ముక్తి మరియు జీవన్ముక్తులను ఇచ్చేసారు. పనికిరాని విషయాల నుండి ముక్తిగా ఉన్నాను. ఏది చెయ్యాలో దానిని బాబా చేయించేది ఉంది, ఇందులో జీవితము సఫలమవుతూ ఉంది, కనుక జీవితములో ఉంటూ జీవన్ముక్తి. నడుస్తూ–తిరుగుతూ కూడా నడక యొక్క ఏ శబ్దమూ లేదు. శిక్షకుడు, సద్గురువు అయిన బాబా ఆజ్ఞలపై నడవటము అనగా గౌరవమును ఇచ్చే మరియు తీసుకునే రికార్డును మంచిగా పెట్టుకోవటము. స్వమానములో ఉండాలి, అందరికీ గౌరవమును ఇవ్వాలి. కొందరు గౌరవిస్తారు, కొందరు అవమానిస్తారు, ఇలా అయితే జరుగుతూనే ఉంటుంది. ప్లీజ్, మరేదీ చెయ్యకపోయినాగానీ కేవలము మధురమైన మాటలను మాట్లాడండి. ఇందులో ప్రతి ఒక్కరూ తమపై తాము దయ చూపించుకోవాలి, ఇప్పుడు ఏ ఇతర విషయాలలోకైనా వెళ్ళి అమూల్యమైన తమ సమయాన్ని వ్యర్థము చేసుకోకూడదు. ఈ సమయములో బాబా ఏది చేయిస్తున్నారో, అదే చెయ్యాలి. బ్రాహ్మణుల కొరకు సోమరితనము కూడా ఒక రోగములాంటిది, బాబా దాని నుండి కూడా విడిపించారు. మంచి పని చెయ్యటంలో సోమరితనము ఉండదు. ఒకవేళ సోమరితనము ఉన్నట్లయితే దానిని పోగొట్టుకుంటారు, సోమరితనము కలవారు అమృతవేళను కూడా మిస్ చేస్తారు, మురళీ వింటున్నప్పుడు కూడా తలపై భారము కనిపిస్తుంటుంది. నా శరీరము ఎలా ఉన్నాగానీ సోమరితనమైతే లేదు కదా అని నన్ను నేను చూసుకుంటాను. సోమరితనమనే రోగాన్ని చాలా త్వరగా పోగొట్టుకోవాలి, అప్పుడే శరీరము ఇక్కడ ఉన్నాగానీ మనసు బాబాపట్ల ఉంటుంది, ఇది ఎంతటి మంచి సహజయోగము. ఎంతటి రాయల్ రాజ్య సంస్కారమును బాబా తయారుచేసి ఇచ్చారు.

అచ్ఛా – అందరికీ చాలా చాలా ప్రియస్మృతులు

ఈశ్వరీయ సేవలో

జానకి దాది.

"సత్యవాదిగా అవ్వండి"

1. ప్రపంచములో అనేక ఆత్మలు తమను తాము సత్యవాదిగా చెప్పుకుంటారు లేక భావిస్తారు కానీ సంపూర్ణ సత్యత పవిత్రత ఆధారంపై ఉంటుంది. పవిత్రత లేనట్లయితే సదా సత్యత ఉండజాలదు. మీ అందరి పునాదియే పవిత్రత. కనుక పవిత్రత ఆధారంపై సత్యత యొక్క స్వరూపము స్వతహాగా మరియు సహజంగా సదా ఉంటుంది. సత్యత అంటే కేవలము సత్యాన్ని మాట్లాడటము, సత్యమును ఆచరించటమే అని కాదు, కానీ అన్నిటికన్నా మొదటి సత్యము ద్వారానే మీకు పవిత్రత మరియు సత్యతాశక్తి వచ్చాయి. ఆ మొదటి విషయము - మీ సత్య స్వరూపమును తెలుసుకోవటము, నేను ఆత్మను - మీ ఈ సత్య స్వరూపమును తెలుసుకోవటము ద్వారా మీరు సత్యవాదిగా అయ్యారు.

2. "సత్యమైన మనసును చూసి స్వామి సంతోషిస్తారు" అని అంటారు. స్వామిని (భగవంతుడిని) సంతోషపరిచేందుకు ప్రతి కర్మలో సత్యవాదిగా అవ్వండి. సత్యతనే మహానత. ఎవరైతే సత్యమైన మనసును కలిగి ఉంటారో, వారు సదా సంకల్పాలు, మాటలు మరియు కర్మలలో, సంబంధ-సంపర్కములలో రాజయుక్తులుగా అనగా రహస్యము తెలిసినవారిగా, దానిపై నడిచేవారిగా ఉంటారు మరియు ఎవరికైతే అన్ని రహస్యాలు తెలిసియుంటాయో, వారు ఎప్పుడూ తమ స్వస్థితితో అసంతుష్టంగా అనగా నిరాశతో ఉండరు. వారు సంకల్పాలు, వృత్తి, స్మృతి, దృష్టితో కూడా ఎవ్వరినీ అసంతుష్టం చేయరు.

3. సత్యం-శివం-సుందరం - ఇది బాబా మహిమకు చెందిన గీతము. అలా పిల్లలైన మీరు కూడా మాస్టర్ సత్యం-శివం-సుందరం. మీ దర్పణము ద్వారా (ముఖము ద్వారా) సత్యత మరియు అసలైన సుందరత యొక్క సాక్షాత్కారము జరగాలి. సత్యతా శక్తి స్వరూపులు, ఆల్‌మైటీ గవర్నమెంట్‌లోని ఆఫీసర్ యొక్క స్మృతి మరియు నషాలో ఉంటూ అయథార్థమును యథార్థములోకి తీసుకురావాలి.

4. చేతులు జోడిస్తూ, తలను వంచుకుంటూ వికారాలు ఎలా వీడ్కోలు తీసుకున్నాయి అనేదానిని స్టేజ్‌పై డ్రామాలో చూపిస్తారు. ఇప్పుడు ఈ డ్రామాను ప్రాక్టికల్‌గా విశ్వమనే స్టేజ్‌పైకి, అనంతమైన స్టేజ్‌పైకి తీసుకురండి, సేవ అని అప్పుడే అంటారు. ఇందుకొరకు మీలోపల ఎంతటి ఆత్మిక నషా ఉండాలంటే సత్యత ముందు మనందరి ఈ అల్పకాలిక ఆడంబరాలు నడవజాలవు అని అందరూ అనుభవము చెయ్యాలి.

5. రైట్ అన్న మాటకు కూడా రెండు అర్థాలు ఉంటాయి. ఒక అర్థము - బర్త్‌రైట్ అనగా వారసత్వము, రెండవది - తప్పు మరియు ఒప్పులను తెలుసుకోవటము. కనుకనే బాబాను ట్రూత్ అని అంటారు అనగా సత్యము లేక రైట్. ఎప్పుడైతే లైట్, మైట్ మరియు డివైన్ ఇన్‌సైట్(దివ్యదృష్టి) ప్రాప్తిస్తుందో, అప్పుడే సత్యతను తెలుసుకోగలరు. ఒకవేళ వీటిలో ఏ ఒక్కటి తక్కువైనా తప్పు నుండి ఒప్పు వైపుకు వెళ్ళలేరు.

6. దేనినైతే అమూల్యమైన వస్తువుగా భావించి దాచిపెట్టారో, అది పనికిరానిదిగా అయిపోయింది అని భక్తిమార్గములో సత్యనారాయణ కథ ప్రసిద్ధమైనదిగా ఉంది. ఇక్కడ కూడా సత్యనారాయణునిగా తయారుచేసే సత్యమైన బాబా నుండి ఒకవేళ ఏ కొంచెమైనా కూడా మనసు యొక్క చిన్న విషయము అయినా దాచిపెట్టి ఉంచినట్లయితే ఈ జీవిత నావ పరిస్థితి ఏమవుతుంది! మొత్తం పనికిరానిదిగా అయిపోతుంది అనగా ఎటువంటి ప్రాప్తీ జరగదు. చేతులు ఖాళీగా మిగిలిపోతాయి.

7. నేటి మహానాత్ములు చెప్పే ప్రతి మాట తరువాత సత్యవచనం మహారాజ అని అంటారు. వారు చెప్పేవి వ్యర్థమైనవి, లేక గొప్పలుగా అనిపించినా కూడా ఇవి మహానాత్ముల మాటలు అని భావిస్తారు కనుక మహత్వాన్ని ఉంచుతారు. ఎప్పుడైతే యథార్థంగా ప్రాక్టికల్‌లో ఆచరిస్తారో, అప్పుడే ఈ సత్య వచన మహారాజ యొక్క స్మృతిచిహ్నము నడుస్తుంది.

8. సత్యము అనే దర్పణము ముందు రాయల్ పురుషార్థుల రాయల్ రూపము రియల్‌గా కనిపిస్తుంది. ముందు ముందు ఈ సత్యవాక్కులు, సత్య వృత్తి, సత్య దృష్టి, సత్య వాయుమండలము, సత్య వాతావరణము మరియు సత్య సంగతన ప్రసిద్ధంగా కనిపిస్తాయి అనగా బ్రాహ్మణ పరివారము ఒక అద్దాల మేడలా అయిపోతుంది. దీని ద్వారా ఫైనల్ రిజల్ట్ దానికదే బయటపడుతుంది.

9. బాబాను ప్రపంచములోనివారు గాడ్ ఈజ్ ట్రూత్ అని భావిస్తారు అనగా భగవంతుడు సత్యం అని అంటారు. బాప్–దాదా వినిపించేది కూడా సత్యనారాయణ కథనే మరియు స్థాపన కూడా సత్యయుగముదే చేస్తారు. కనుక సత్యమైన తండ్రి, సత్యమైన టీచరు, సద్గురువుల ప్రాక్టికల్ పాత్రను పోషించే ఆ సత్యమైన బాబాకు సత్యమే ప్రియమైనది. ఎక్కడ సత్యత ఉంటుందో అక్కడ స్వచ్ఛత మరియు శుభ్రత తప్పకుండా ఉంటాయి.

10. సత్యవాది పిల్లలు హృదయ సింహాసనాధికారులుగా, సేవాయోగ్యులుగా తప్పకుండా ఉంటారు కానీ సేవాయోగ్యుల లక్షణము, సంబంధము సంపర్కములో సత్యత మరియు శుభ్రతలు ప్రతి సంకల్పము, ప్రతి మాటలో కనిపిస్తాయి అనగా ఇటువంటి హృదయ సింహాసనాధికారీ శ్రేష్ఠ ఆత్మల ప్రతి సంకల్పము సత్యమైనదిగా ఉంటుంది, ప్రతి వచనము సత్యమైనదిగా ఉంటుంది. సత్యము అనగా సత్యము అని కూడా మరియు సత్యము అనగా సఫలము అని కూడా అర్థము. వారి ఏ సంకల్పము లేక మాట కూడా వ్యర్థంగా లేక సాధారణంగా ఉండదు.

11. సత్యమైన తండ్రివద్ద సత్యమే స్వీకరించటము జరుగుతుంది. మిగిలినవన్నీ బాబా ఖాతాలో కాకుండా పాపఖాతాలో జమ అవుతాయి, ఇప్పుడు పాపఖాతాను సమాప్తము చేసి బాబాఖాతాలో నింపండి. ప్రతి అడుగులో పదమాల సంపాదనను చేసుకుని పదమాపతులుగా అవ్వండి. గుర్తుంచుకోండి, సత్యమైన బాబాకు మీ జీవితనావను ఇచ్చేసారు, కనుక సత్యము తోడుగా ఉన్న నావ ఊగిసలాడుతుంది కానీ మునిగిపోజాలదు.

12. సత్యమైన తండ్రికి సత్యమైన పిల్లలుగా అయ్యి ఒకవేళ ఏ కొద్దిగా అయినా కూడా అసత్య కర్మ ఉన్నట్లయితే అటువంటివారికి ప్రత్యక్ష దండనల సాక్షాత్కారము అనేక విచిత్ర రూపాలలో జరుగుతుంది. ప్రతి మచ్చ స్పష్టంగా కనిపిస్తుంది, దాగి ఉండజాలదు. స్వయం యొక్క పొరపాట్ల కారణంగా మనసు చిక్కుకుని స్థిరంగా ఉండలేకపోతుంది. వారు తమను తాము చేతులారా శిక్షలకు పాత్రులుగా చేసుకుంటారు. ఇవన్నీ జరిగేదే ఉంది, ఈ విషయంలో జ్ఞాన స్వరూపులుగా కండి, భయపడకండి. మాస్టర్ సర్వశక్తివంతులు  భయపడరు.

13. మీ సత్య అభ్యాసము ముందు అనేకుల అయథార్థ అభ్యాసము స్వతహాగానే ప్రత్యక్షమవుతుంది, ఇప్పుడు అటువంటి సమయము వచ్చేది ఉంది. మీ అభ్యాసము అయథార్థమైనది అని చెప్పవలసిన అవసరము ఉండదు, కానీ యథార్థ అభ్యాసము యొక్క వాయుమండలము, వైబ్రేషన్‌ల ద్వారా స్వయమే నిరూపణ అయిపోతుంది. వాస్తవము ఏమిటంటే ఒక్క బాబా తప్ప ఇతరులెవ్వరూ లేరు. ఈ స్మృతితో కర్మలు మరియు మాటలలో రాయల్టీ కనిపిస్తుంది. సంపర్కం అనగా సాంగత్యం సత్యంగా ఉన్న కారణంగా పారసములా పనిచేస్తుంది.

14. పారసము ఇనుమును పరివర్తన చేసేస్తుంది, అలా రియాల్టీ యొక్క రాయల్టీ కలిగిన సత్యవాది ఆత్మ యొక్క సాంగత్యము అసమర్థుడిని సమర్థుడిగా తయారుచేస్తుంది అనగా నకలీని అసలైనదిగా తయారుచేస్తుంది. అటువంటి ఆత్మల రియల్ మరియు రాయల్ నయనాలు అనగా దివ్యదృష్టి అనేక స్వరూపాలను పరివర్తన చేసే పని చేస్తుంది.

15. పరమాత్మ ప్రత్యక్షతకు ఆధారము సత్యత. ఒకటేమో స్వ స్థితి యొక్క సత్యత, రెండవది సేవా సత్యత. సత్యత యొక్క ఆధారము స్వచ్ఛత మరియు నిర్భయత. ఈ రెండు ధారణల ఆధారముతో సత్యత ద్వారానే ప్రత్యక్షత జరుగుతుంది. ఏవిధమైనటువంటి అస్వచ్ఛత అనగా ఏ కొంచెమైనా సత్యత, శుభ్రతలలో లోపము ఉన్నట్లయితే కర్తవ్యసిద్ధి, ప్రత్యక్షత జరగజాలదు.

16. సత్యత అనగా నేను ఎవరినో, ఎలాంటివారినో, సదా ఆ అసలైన సతోప్రధాన స్వరూపములో స్థితియై ఉండటము. రజో మరియు తమో స్థితులు సత్యత యొక్క అసలైన స్థితి కావు. ఇది సాంగత్య దోషము యొక్క స్థితి. ఎవరి సాంగత్యము? మాయ లేక రావణుని సాంగత్యము. ఆత్మ యొక్క సత్యత సతోప్రధానమైనది. సత్యత యొక్క ప్రాక్టికల్ ప్రమాణముగా ముఖములో మరియు నడవడికలో దివ్యత ఉంటుంది.